# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 213, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -28 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ప్రధాని మోడీ వికసిత్ భారత్‌లో భాగమవ్వండి..

### యువతకు పిలుపునిచ్చిన పీవీ సింధు, ఆయుష్మాన్ ఖురానా



జాతీయ యువజనోత్సవం -2025 ను పురస్కరించుకుని ఇటీవల ప్రధాని మోడీ మన్ కీ బాత్ ఎపిసోడ్ లో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది జనవరి 11, 12 తేదీల్లో నేషనల్ యూత్? ఫెస్టివల్? ఉంటుందన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో మిగతా..2లో

## తగ్గేదే లే.. డైరీ రంగంలో భారత్‌దే అగ్రస్థానం..

### ఇదిగో ఆసక్తికర వివరాలు



భారతదేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది.. కరోనావైరస్ వ్యాప్తి తర్వాత కొన్ని రంగాలు మందగించినప్పటికీ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో మళ్లీ వేగంగా వృద్ధిలోకి వస్తున్నాయి.. గతంతో పోలిస్తే పశుసంవర్ధక శాఖ, మత్స్య రంగం మళ్లీ పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే..గత కొన్నేళ్లుగా మిగతా..2లో

## వాళ్ల సంగతి చూడాల్సిందే.. సోషల్ మీడియాలో

### అసభ్య పోస్టులపై కేంద్రం సంచలన ప్రకటన...



ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని మిగతా..2లో

## అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: రాహుల్ గాంధీ



2

- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య

న్యూఢిల్లీ : సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది.

# కులగణనతోనే సామాజిక న్యాయం 3.0



### రాజ్యాంగ రక్షణ ఉద్యమం రాహుల్ గాంధీకి పరిమితం కాదు

- పదేళ్లుగా దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది
- రాజ్యాంగ రక్షణకు రాహుల్ గాంధీ దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టారు
- దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోడీని ప్రజలు ఓడిస్తున్నారు
- వయనాడ్, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శం
- గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడుతుంటే
- మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోంది
- ఢిల్లీలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్య క్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాజ్యాంగ రక్షణ ఉద్యమం కేవలం రాహుల్ గాంధీకి పరిమితమైన అంశంగా అనుకోవద్దని, మనమంతా అందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుత పోరాటం రాజ్యాంగ రక్షకులు మిగతా..2లో

## తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు: కేటీఆర్



- దిలావర్‌పూర్‌లో దిగొచ్చినట్లుగానే లగచర్లలోనూ లెంపలేసుకోవాలన్న కేటీఆర్
- అమాయకుల భూములను దొంగచాటుగా లాక్కునే కుట్రలకు తెరదించాలన్న స్పష్టీకరణ
- సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు ప్రధాని కూడా వెనక్కి తగ్గిన చరిత్ర ఉందని వెల్లడి

హైదరాబాద్ : తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి... ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!



2

- మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటులో విఫలమైనందున రాష్ట్రపతి పాలన విధించాలన్న ఎంపీ
- ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేక పోయిందంటూ మండిపాటు
- నిన్నటితో అసెంబ్లీ గడువు కూడా ముగిసిందని గుర్తు చేసిన సంజయ్‌రౌత్

## గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!




- నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్ గా మార్పు
- గంజాయి, డ్రగ్స్ పైఉక్కుపాదం మోపాలన్న లోకేశ్

## పవన్ అంటే తుఫాన్ కాదు ఇక సునామీయే..

### ఉత్తరాదిన సనాతన ధర్మ శంఖారావం



అమరావతి : పవన్ కళ్యాణ్ ఇప్పుడు కేవలం జనసేన పార్టీ అధినేత మాత్రమే కాదు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ చేతిలో తిరుగులేని ప్రచారాస్త్రంగా మారారు. తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లో ఈ అస్త్రాన్ని ప్రయోగించిన కమలనాథులు.. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఆ తర్వాత జరగబోయే బిహార్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ మిగతా..2లో

# వంద కోట్లు సరే...

# రూ.12,400 కోట్ల మాటేమిటి?

- అదానీకి తాము రెడ్ సిగల్ వేస్తే.. సీఎం రెడ్‌కార్పెట్ వేశారంటూ ఎద్దేవా
- ముఖ్యమంత్రి అసహనంతో ఊగిపోతున్నారంటూ విమర్శలు
- ఢిల్లీకి 28 సార్లు వెళ్లి.. 28 పైసలు కూడా తేలేదంటూ వ్యాఖ్య



వివరాలు 2లో..

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయటం తోనే.. అదానీ ఫౌండేషన్ స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తీసుకోబోమంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటిం చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మిగతా..2లో

## అధికారులు నిద్రపోతున్నారా..? మాగనూర్ పాఠశాల ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం..!




హైదరాబాద్ : నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని మిగతా..2లో

## బంగ్లాదేశ్ లో కృష్ణదాస్ అరెస్టు, జగన్ కు అదానీ ముడుపుల అంశాలపై పవన్ స్పందన



- కృష్ణదాస్ అరెస్ట్ పై అందరం కలిసికట్టుగా పోరాడుదామన్న పవన్
- బంగ్లాదేశ్ లో హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు కలచివేస్తోందని ఆవేదన
- జగన్ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్య

బంగ్లాదేశ్ లో ఇస్కాన్ ప్రచారకుడు చిన్మయ్ కృష్ణదాస్ ను అరెస్ట్ చేయడం భారత్ లో కలకలం రేపుతోంది. ఈ అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణదాస్ అరెస్ట్ పై అందరం కలిసికట్టుగా పోరాడుదామని చెప్పారు. బంగ్లాదేశ్ లో హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు తనను తీవ్రంగా కలచివేస్తోందని అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కు విజ్ఞప్తి చేశారు.

# రైతు సదస్సు విజయవంతం చేయండి





అమరచింత వనపర్తి /నవంబర్ 27(జనం రిపోర్టర్): ఈనెల 30న మహబూబ్నగర్ లో నిర్వహించే రైతు సదస్సు కు రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అమరచింత ఆత్మకూర్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు మనీ వర్దన్ రెడ్డి కారిడీ లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖ అధర్వంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శనలు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నత అధికారులు పాల్గొంటున్నారని ఈ సదస్సుకు రైతులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మునిసిపల్ శాఖ డైరెక్టర్ అండ్ కమిషనర్ ను కలిసిన అమరచింత చైర్పర్సన్



అమరచింత వనపర్తి /నవంబర్ 27(జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఏ డైరెక్టర్ కమిషనర్ గా టి కె శ్రీదేవి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం హైదరాబాదులోని మునిసిపల్ కార్యాలయంలో అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీదేవికి పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అమరచింత మున్సిపాలిటి అభివృద్ధి కోసం సహకరించాలని కమిషనర్ ను కోరారు. డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవి అందుకు సానుకూలంగా స్పందించినట్లు వారు చైర్ పర్సన్ దంపతులు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి....

### కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న వేధింపులను ఆపాలి, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలి....



రామగుండం /నవంబర్ 27(జనం రిపోర్టర్): ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ జి వన్ డివిజన్ సిఎస్పి రైల్వే మెయింటినెన్స్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా రామగుండంలోని వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. దుమ్ము ,ధూళీ లో పర్మినెంట్ కార్మికుల తో సమానంగా పనిచేస్తున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక, కాంట్రాక్ట్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యం వలన కానీ, ఇతర ముఖ్యమైన పనుల వల్ల కానీ కాంట్రాక్ట్ కార్మికులు విధులకు హాజరు కాకపోతే పెనాల్టీలు విధిస్తున్నారు. ఇది సరైనది కాదన్నారు. పైగా కాంట్రాక్ట్ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తూ రోజురోజుకు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులపై వేధింపులు అధికం అయ్యాయి.నర్సరీ లాంటి కొన్ని విభాగాలలో కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ హక్కులు ,సౌకర్యాలు నేటికీ అమలు కావడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5000 రూపాయలు చెల్లించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా వేతనాల పెంపుదల విషయంలో కూడా దృష్టి పెట్టాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కుల సౌకర్యాలు అమలుగాన్ డిపార్ట్మెంట్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ,సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమములో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు కొయ్యడ.శంకర్, మాట్ల. సమ్మయ్య, శనిగరపు.కృష్ణ వి. కనకయ్య, గంగుల.వెంకటేష్,గాజుల.రమేష్ , గడ్డిరాజు,చిన్నయ్య, నేరెళ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ. మెప్మా మిషన్ డైరెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలేషా ..

పొదిలి /నవంబర్ 27(జనం రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లాల లోని మెప్మా కార్యాలయాలలో మరియు మునిసిపాలిటీ, నగరపాలక సంస్థ కార్యాలయాలలో డిసెంబర్ 3 వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకునేటట్టు ఆదేశాలు ఇవ్వాలని కోరడంతో ఏ.పీ. మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీ. ఎన్. తేజ్ భార్గవ్ ఐ.ఏ.ఎస్. గారు స్పందించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనీ మెప్మా కార్యాలయాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరపమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిని హర్షిస్తూ నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా డైరెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మెప్మా ద్వారా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలతో పాటు ప్రభుత్వం అందించే పలు కార్యక్రమాల ద్వారా వారికి ఆర్థికంగా వృద్దిలోకి తీసుకురావటానికి మెప్మా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రకటనలో కోరడం జరిగింది.

## భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి



ఏలేశ్వరం, నవంబర్ 27, జనం రిపోర్టర్: ఏలేశ్వరం మండలంలోని పేరవరం, భద్రవరం, లింగంపర్తి గ్రామాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి. ప్రస్తుతం కోత కోసి పొలంలో ఉన్న వరి పనలను కుప్పలుగా వేసుకోమని రైతులకు తెలపడం జరిగింది ఆరబెట్టి ఉన్న ధాన్యం దగ్గరలో ఉన్న మిల్లునకు పంపడం జరుగుతుంది అని లేదా సురక్షిత ప్రాంతంలో బరకాలు కప్పుకుని నిల్వ చేసుకోమని రైతులకు తెలపడం జరిగింది. వరి కోతలు కొన్ని రోజులు వాయిదా వేసుకోమని మరియు ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది పంట పొలాలను సందర్శించి రైతులకు భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించడం జరిగింది.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి




రేపల్లె /నవంబర్ 27(జనం రిపోర్టర్): ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర తెలిపారు. స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో, విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎయిడ్స్ కు మందు లేదని కేవలం నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బుజ్జి బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలలో భాగంగా విద్యార్థులకు డిబేట్, చిత్రాలేఖన పోటీలు నిర్వహించినామని తెలిపారు .పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు.అధ్యాపకులు డాక్టర్ దాసు, కోటేశ్వరరావు, డాక్టర్ రవీంద్ర, కే బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు



రేపల్లె నవంబర్ 27 జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం బాధ్యతలు చేపట్టిన చిలకలపూడి పాపారావుకు మాజీ రాజ్యసభ సభ్యులు టిడిపి నాయకులు మోపిదేవి వెంకటరమణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపూడి బి.సి సంక్షేమ భవనములో బాధ్యతలు చేపట్టిన చిలకలపూడి పాపారావు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. పాపారావు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ పతాని మురలీధరరావు ,కోపనాతి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ముద్రగడని కలిసిన ఏలేశ్వరం వైసీపీ శ్రేణులు



ఏలేశ్వరం,నవంబర్ 27, జనం రిపోర్టర్: ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్, వైసీపీ నాయకులు బదిరెడ్డి గోవింద్ బాబు ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఏలేశ్వరం మండలానికి చెందిన సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సొసైటీ డైరెక్టర్లతో పాటు పలువురు నాయకులు ముద్రగడ పద్మనాభం రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు.ఈ సందర్భంగా తన కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా ముద్రగడ పరిచయం చేసికున్నారు.ముద్రగడని కలిసిన వారిలో భీశెట్టి అప్పలరాజు,నానిశెట్టి లోవరాజు,పట్టా సుబ్బారావు,పలివెల రామచంద్రరావు, సిరిపురపు రాజేష్,సఖిరెడ్డి బుజ్జి,సఖిరెడ్డి గాంధీ,జువ్విన వీర్రాజు,గొడుగు నాగేంద్ర కుమార్, వాడపల్లి శ్రీను,రాచర్ల రమేష్,బదిరెడ్డి శీను,గునుపూడి కొండబాబు,ముత్యాల రాజులతో పాటు ప్రత్తిపాడు మండలానికి చెందిన గుడాల వెంకటరత్నం,శేరు కృష్ణ,దలే చిట్టిబాబు ఉన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవి రెడ్డి శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి /నవంబర్ 27(జనం రిపోర్టర్): తెనాలి వాస్తవ్యులు దేవి రెడ్డి శ్రీకాంత్ గారి పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితులు వంగూరి జగదీష్ బాబు గారు భోజనం సతి కల్పించడం జరిగింది భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వదిలి కాలేజీలోని శ్రీపతి నగర్ లో పంపిణీ చేయడం జరిగింది భోజనం అందుకున్న నిరుపేదలు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న దేవి రెడ్డి శ్రీకాంత్ గారిని మంచి మనసుతో ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు రాధా పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామికి ఇరు ముడి



రేపల్లె నవంబర్27 జనం రిపోర్టర్: ప్రతి ఒక్కరూ దైవం పట్ల భయం భక్తి కలిగి ఉండాలని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ ఈ ఊరి గణేష్ అన్నారు బుధవారం రేపల్లె రూరల్ మండలం పేటేరు గ్రామం లో శౌంఠీ సురేష్ ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన వారు మండలం రోజులు నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు శబరిమలై వెళుతూ ఇరుముడి కట్టుకొని వెళ్లడం సాంప్రదాయమన్నారు ఇరుముడి కట్టుకున్న స్వామివారిని పూజించటం వలన అయ్యప్పను పూజించినట్లేనని తెలియజేశారు అందుకే అయ్యప్ప స్వామి మాలదరణ చేసిన వారిని అయ్యప్ప స్వాముల ని పిలుస్తారని వారి పట్ల భక్తి భావం కలిగి ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం...




రామగుండం /నవంబర్ 27(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల రామగుండం లో విద్యార్థుల కు ఎస్ సంధ్య రాణి ఆధ్వర్యంలో.. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..., అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది, దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు, నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. పాఠశాలకు వెళ్లే రహదారి బాగా లేదని పాఠశాలకు చేరుకోవడంలో అసౌకర్యం, ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఈ సందర్భంగా ఎస్ఐ కి తెలిపారు. వెంటనే ఎస్ఐ సంధ్య స్పందించి స్థానికుల సహకారంతో రోడ్డుపై ఉన్న గుంతలను మొరం మట్టి, కంకరతో పూడ్చి విద్యార్థులకు, స్థానికులకు రోడ్డు సౌకర్యం కల్పించారు.

## కాశిపల్లి లో అక్రమ నిర్మాణం చేపడుతున్న ఓ హోటల్ యజమాని...

### సెల్లార్ అనుమతి లేకుండానే సెల్లార్ నిర్మించిన ఎలాంటి చర్యలు తీసుకొని నగరపాలక అధికారులు...

### ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్....

రామగుండం /నవంబర్ 27(జనం రిపోర్టర్): రామగుండం కార్పొరేషన్ పరిధి కాశి పల్లి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్రమంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ అరుణశ్రీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ " రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.కార్పొరేషన్ పరిధిలోని కాశి పల్లి లో శ్రీ మై లగ్జరీ హోటల్ వెనకాల ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని ఆ యొక్క భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ను నిర్మించడం జరిగిందని మరి అనుమతి ఇవ్వడానికి ఆ భవనాన్ని సందర్శించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఏర్పాట్లు ముమ్మరం

### ఎన్పీడీసీఎల్ ఎస్ఈ షాలియా నాయక్



మెట్పల్లి, నవంబర్ 27 జనం రిపోర్టర్ : రాబోయే వేసవి విద్యుత్ డిమాండ్ ను తట్టుకునే దిశగా జిల్లాలో పటిష్ట నెట్ వర్క్ సిద్ధం చేస్తున్నట్లు, అన్ని పట్టణాలు, గ్రామాల్లో విరివిగా ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం జగ్గాసాగర్ 33కెవి ఫీడర్ నుండి చౌలమద్ది సబ్ స్టేషన్ వరకు రూ.25 లక్షలతో నిర్మించిన అంతర్గత, ప్రత్యామ్నాయ



లైన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించుటకు ఎన్పిడిసీల్ సీఎండీ వరుణ్ రెడ్డి జిల్లాలో 12 అంతర్గత, ప్రత్యామ్నాయ 33కెవి లైన్ ల కొరకు మంజూరు ఇచ్చి, బడ్జెట్ కేటాయించారని, అందులో భాగంగా చేపట్టిన చౌలమద్ది ఫీడర్ ఒకటని తెలిపారు. ఇది జిల్లాలో ప్రారంభించిన మొదటి లైన్ కావడం, రికార్డు సమయంలో పూర్తి చేయుటకు కృషి చేసిన స్థానిక అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్ ను అభినందించారు. మెట్పల్లి సబ్ డివిజన్ పరిధిలో చేపట్టిన మరో నాలుగు ఫీడర్లు టెండర్లు, నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. అందులో మెట్లచిట్టాపూర్ నుండి నిజామాబాద్ జిల్లా చౌట్పల్లి వరకు వేసే లైన్ వ్యూహాత్మకంగా నిలుస్తుందని అన్నారు. వాటన్నింటిని జనవరి ఆఖరు వరకు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు లక్ష్యం నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఎడీఈ మనోహర్, ఏఈ లు అజయ్, అమరేందర్, రవి, ప్రదీప్, సబ్ ఇంజినీర్లు నవీన్, రమేష్, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు




నార్పల /నవంబర్ 27(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నార్పల ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఈ వైద్య పరీక్షలను నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎత్తు, వారి బరువును పరీక్షించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం అరెస్టును నిరసిస్తూ అమరచింతలో బీఆర్ఎస్ రాస్తారోకో



అమరచింత వనపర్తి నవంబర్ 27 జనం రిపోర్టర్: నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరుసగా జరిగిన ఫుడ్ పాయిజన్ కు ప్రభుత్వం బాధ్యత ఊహించాల్సింది పోయి విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం దారుణమని బీఆర్ఎస్ నాయకులు అక్కల నరసింహులు గౌడ్, ముదిరాజు రమేష్ ఎస్ ఎ రాజు



అన్నారు. మాజీ ఎమ్మెల్యే అరెస్టును నిరసిస్తూ బుధవారం అమరచింత పాత బస్టాండ్ లో రాస్తారోకో చేపట్టారు. మాగనూరులో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చేసుకోవడంతో మాజీ ఎమ్మెల్యే మాగనూరు మండల కేంద్రంలో ధర్నాకు పిలుపు ఇవ్వడంతో ఆయనను అరెస్టు చేసి జిల్లాలోని మూడు పోలీసు స్టేషన్లకు మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే ను వెంటనే విడుదల చేయాలని అస్వస్థతకురైన విద్యార్థి విద్యార్థులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వరుస ఘటనలకు కారణమైన వర్క్ హెచ్డి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో విరమించకపోవడంతో ఎస్ఐ సురేష్ రంగంలోకి దిగి టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో షాన్ వాజ్ ఖాన్ షంషీర్ చిన్న బాలరాజు పెద్ద బాలరాజు రమేష్ నాయుడు కోరి శ్రీనివాసులు రాజశేఖర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జీడిపిక్కలు ఫ్యాక్టరీ తెరిపించాలని మనవహారం



ఏలేశ్వరం,నవంబర్ 27, జనం రిపోర్టర్: గత నెల 16వ తేదీన అర్ధాంతరంగా మూసివేసిన మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక బాలాజీ సెంటర్లో బుధవారంమానవహారం నిర్వహించారు. కార్మికులు తొలుత తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్ కు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా చేరుకుని మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగుల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 12 రోజులుగా కార్మికులు అనేక విధాల ఆందోళనలు చేస్తున్న యాజమాన్యానికి కానీ ప్రభుత్వానికి కానీ చీమకుట్టినట్టు లేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ఫ్యాక్టరీ ముతపడి 409 మంది కార్మికుల రోడ్డున పడినందున వెంటనే తెరిపించవలసిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు కే. చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్, ఎస్ జయలక్ష్మి వై శివలక్ష్మి జే భాగ్యలక్ష్మి టి దేవి బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# డీ.ఈ.ఓ పాఠశాల ఆకస్మిక తనిఖీ



నందలూరు, నవంబర్ 27, జనం రిపోర్టర్: మండల కేంద్రం లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అన్నమయ్య జిల్లా విద్యాశాధికారి ( డీ. ఈ .ఓ ) కె. సుబ్రమణ్యం బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు,రికార్డులు పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన అభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ఉపాధ్యాయులకు సంబంధించిన అకడమిక్ మానిటరింగ్ అంశాలను పరీక్షించారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు.పలు సూచనలు, సలహాలు యిచ్చారు.అనంతరం విద్యార్థులచే బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జీ.సీ.డీ.ఓ ఎస్.శశికళ, డీ.ఈ.ఓ కార్యాలయ క్యాంప్ క్లర్క్ ఎస్.హాబీబ్, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎస్. రౌఫ్ బాష, పాఠశాల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో అధిక దిగుబడులు



నందలూరు, నవంబర్ 27, జనం రిపోర్టర్: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని రాజంపేట వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు చింతకాయల పల్లి గ్రామం లో గల టంగుటూరు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపంట ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎకరకి 128 రూపాయలు డిసెంబర్ 31 వ తేది లోపు చెల్లించుకోవాలని, వ్యవసాయ శాఖ అమలుచేస్తున్న కార్య క్రమాలను వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీవల్లి మాట్లాడుతూ వరి నారు మడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఊటుకూరు పరిశోధనా కేంద్రం యొక్క యుటిఆర్ -181 వరి రకం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి జి.మల్లిఖార్జున, రైతూసేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఏపీజీబీ నగదు ప్రోత్సాహకాలు





నందలూరు, నవంబర్ 27, జనం రిపోర్టర్: మండలంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నందలూరు బ్రాంచ్ ద్వారా ఏపీజీబీ ప్రగతి విద్యా జ్యోతి స్కాలర్ షిప్ పథకం కింద పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ముగ్గురు ప్రతిభావంతులైన పేద బాలికలకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చెక్కులు బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ జాహ్నవీధర్ మాట్లాడుతూ తమ బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం సీనియర్ మేనేజర్ పర్యవేక్షణలో పేద విద్యార్థులైన వైష్ణవి, శివ ప్రసన్న, హర్షనందిని లకు ఆర్థికంగా సహకారం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రాజు, ఉపాధ్యాయురాలు లక్ష్మీకాంతం, ఆఫీస్ అటెండెంట్ శ్రీరామ్ కుమార్, పి ఈ టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి

స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నూతనముగా నియమితులైన టీచర్లకు (కార్యకర్తలు) మరియు (హెల్పర్లు) సహాయకులకు శుభాకాంక్షలు.

రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య..



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/**నవంబర్ 27(జనం రిపోర్టర్):** నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నూతనముగా నియమితులైన అంగన్వాడి టీచర్లు (కార్యకర్తలు) మరియు హెల్పర్ల (సహాయకులు) లకు నియామక పత్రాలను కూటమినేతలు మరియు అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఏమరపాటుతో లేకుండా జాగూరకతతో వ్యవహరించాలని సూచించారు.

## గురుకుల విద్యార్థి ఆత్మహత్య...
## కొత్తకోట ఆత్మకూర్ రహదారిపై రాస్తారోకో



అమరచింత మదనాపురం వనపర్తి 27 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రవీణ్ బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనను నిరసిస్తూ ఆత్మకూరు కొత్తకోట రహదారిపై ప్రజాసంఘాల నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సి రాజు మాట్లాడుతు విద్యార్థి కుటుంబానికి లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జన సైనికుడి తండ్రి అంత్యక్రియలో

# పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**బుట్టాయిగూడెం/నవంబర్ 27(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగ కృష్ణ తండ్రి సుబ్బారావు గారు నేడు మరణించడం జరిగింది. వారి యొక్క అంతిమ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి సుబ్బారావు అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు... ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చి రాజు కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ , జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము , జనసేన లీగల్ సెల్ సభ్యులు,నాయకులు కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొనడం జరిగింది..

## మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారంగానే
## విద్యార్థునీలకు అందించాలి-కలెక్టర్ నాగలక్ష్మి




( కాకుమాను నవంబర్ 27 జనం రిపోర్టర్): మండల కేంద్రం కాకుమాను గురుకుల బాలికల పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నాగలక్ష్మి.విద్యార్థినిలకు మెనూ ప్రకారమే భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారిని, ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ బుధవారం మండల పరిధిలో కొల్లిమర్లలో సిసి రోడ్డు తనిఖీ, పాంద్రపాడులో అంగన్వాడి భవనంతో పాటు అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది .కొన్ని పనులు ప్రారంభదశలో ఉన్నట్లు, మరికొన్ని పనులకు టెండర్లు పిలవాల్సి ఉందని వాటిని కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు.రైతులకు వరి పంట కోత దశలో ఉన్నందున అల్పపీడన ప్రభావం జిల్లాపై ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం పడే లోపే యంత్రాల ద్వారాకోత కోసుకోని వరిగింజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యురాలు ముజావర్.గుల్జాబేగం, తహసీల్దార్ బి.వెంకటస్వామి,ఎం పి డి ఓ యుగకీర్తి,పాఠశాల ప్రిన్సిపాల్ పద్మాజారమ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు
## తప్పనిసరిగా పాటించండి..సీఐ కౌలుట్లయ్య



నార్పల/**నవంబర్ 27(జనం రిపోర్టర్):** రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెనని ఆయన తెలియజేశారు.లి

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలి
## పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్) నవంబర్ 27: రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిపోయిందని నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఎస్ ఎం హెచ్ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వేటర్స్, డ్రెస్సులు , షు ఇవ్వాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కి పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 10 రోజులుగా జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోయిందని, ఫ్రీ,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు తీవ్ర చలికి గజగజ వనుకుతున్నారని, జలుబు,దగ్గు,జ్వరం రోగాల బారిన పడుతున్నారని,విద్య సంవత్సరం సగం పూర్తయిన ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు డ్రెస్ లు రగ్గులు పంపిణీ చేయలేదని ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయలని,విద్యార్థులకు స్నానానికి ఉదయం వేడినీళ్ల సదుపాయం కల్పించాలని, విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్స్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు మనోజ్, సాయికిరణ్,వినయ్, శృజన్,విజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్
## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




ఎటపాక నవంబర్ 27జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం, ఎటపాక మండలం గోమ్ము కోయగూడెం గ్రామంలో ఊయిక వసంత్ మరియు కృష్ణవరం గ్రామంలో కురం నారాయణ. అనారోగ్య కారణాల మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్. మరణించిన కుటుంబాలకు తలా ఒక 5000 .5000 చొప్పున మొత్తం పదివేలు రూపాయలు మృతుల కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టి రమేష్ బాబు కణితి మధు దానే రాజు. గుత్త వెంకన్న పండ రమాదేవి. తోటకూర రామారావు. పగళ్ల రాము ఉయిక రాము. సోయాం రాంప్రసాద్. పదం కామయ్య జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులు చేయించిన ఘనత వేములది...

కాంగ్రెస్ పై విమర్శలు తరువాత..

ముందు మీ పార్టీని చక్కదిద్దుకోండి..

డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 27/: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులపై గంజాయి కేసులు నమోదు చేయించిన ఘనత మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిది అని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ సిగ్గులేని తనానికి నిదర్శనమని,మరీ హీనంగా అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.ప్రశాంత్ ఉద్దేశపూర్వకంగానే గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీను టార్గెట్ చేస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొదలు బీఆర్ఎస్ పార్టీ ఇంటిని చెక్కపెట్టుకొనిఇతర పార్టీలపై విమర్శలు చేయాలని హితవు పలికారు.మరోసారి కాంగ్రెస్ పై విమర్శలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్పక తప్పదన్నారు.హైదరాబాద్ లో కేటీఆర్ బావమరిది నివాసంలో జరిగిన రేవ్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో మైనార్టీ అధ్యక్షుడు జావిద్ అక్రం, కోనేరు గంగాధర్,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్,నర్సింగ్ రావు, సర్దార్ నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై పోక్సో కేసు నమోదు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 27/: బాలికను వేధించిన కేసులో ఓ యువకుడిపై నాలుగో టౌన్లో పోక్సో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. మోపాల్కు చెందిన ఓ యువకుడు నాలుగో టౌన్ పరిధిలో ఓ బాలికను వేధించడంతో బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన - ఎ ఓ



(కాకుమాను నవంబర్ 27 జనం రిపోర్టర్): మండలం లోని కొండపాటూరు మరియు గార్లపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె.కిరణ్మయి మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా లేదని రైతులు అప్రమత్తంగా ఉండాలని వరి కోతలను త్వరితగిన చేసుకోవాలని కోసిన ధాన్యాన్ని జాగ్రత్తగా నిలువ చేసుకోవాలని ధర ఎక్కువగా ఉంటే వెంటనే అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు. కాకుమాను మండలంలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారనీ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదల్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17 % లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు.సాధారణ రకము(కామన్) క్వింటా 2300/- రూ , 75 కేజీలకు గాను 1725 రూపాయలు మరియు గ్రేడ్ 'ఎ 'రకము క్వింటా 2320/- , 75 కేజీలకు 1740 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది అని రైతులకు తెలియజేశారు.ఒకవేళ రైతు గోనెసంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని వివరించారు. కాకుమాను మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద సబ్సిడీపై శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు. సెనగ విత్తనాలు కావలసిన రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఆధార్ కార్డు జిరాక్స్, పొలం పాస్ పుస్తకం జిరాక్స్ అందించి విత్తనాలు తెచ్చుకోవచ్చని తెలియజేశారు. ఏపీ సీడ్స్ వారి ద్వారా సబ్సిడీపై జేజి 11 రకం క్వింట 7050 రూపాయలు మరియు క్యాక్ 2 రకం క్వింటా 9750 ధర ఉన్నట్లు రైతులకు తెలియజేశారు. కాకుమానులోని పిఎసిఎస్ లోను మరియు జి డి సి ఎం ఎస్ లోను ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులుకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు యువ కిషోర్ , గోపీనాథ్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి అభివృద్ధికి సహకరించండి

తాండూరు ఎమ్మెల్యే ను కలిసిన కోట్ పల్లి నాయకులు

తాండూర్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 27): కోట్ పల్లి అభివృద్ధికి సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కోటపల్లి నాయకులు వేడుకున్నారు. బుధవారం తాండూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కోట్ పల్లిలో ప్రధానంగా అవసరమున్న మూడు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఇచ్చిన వినతి పత్రంలో 20 గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్న కోటపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు కళాశాల నిమిత్తం వికారాబాద్, తాండూరు, మార్పల్లి కి వెళ్లి చదువుకోవాలంటే ప్రతినిత్యం 25 నుండి 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది ఈ ప్రధానమైన సమస్యను పరిష్కరించేందుకు కోట్ పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తే కోటపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, అలాగే అన్ని గ్రామాలకు కేంద్రంగా ఉన్న కోట్ పల్లి మండల కేంద్రంలో 108 వాహనం లేకపోవడం వల్ల అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు జనాలకు ఇబ్బంది అవుతుంది కాబట్టి మండల కేంద్రంలో 108 వాహనం మంజూరి చేయగలరని, కోట్ పల్లి మండల కేంద్రంలో ఉన్న పశువుల దవాఖాన పూర్తిగా శిథిలావస్థకు చేరింది, మరమ్మతులు చేపట్టి ఒక పశువైద్యాధికారిని నియమించాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోట్ పల్లి మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ జంగం, సర్వర్, సిరాజ్, అయూబ్.పలువురు యువ నాయకులు ఉన్నారు.

## మైనర్ ను వేధించిన ఎంబీటీ నాయకుడు...

అదుపులోకి తీసుకున్న పోలీసులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్) నవంబర్ 27: మైనర్ ను వేధించిన కేసులో ఎంబీటీ నగర అధ్యక్షుడు బాసీద్ (50) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మలపల్లికి చెందిన బాసీద్ స్థానికంగా ఉండే 15 ఏళ్ల బాలికను స్కూల్ కు, కిరాణా దుకాణానికి వెళ్లే సమయంలో రోజూ వేధించడంతో సదరు బాలిక కుటుంబ సభ్యులకు తెలిపింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాసీద్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## జనవరి 5,6,7 తేదీల్లో జరిగే ఏ ఐ డి ఆర్ ఎం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 27: నిజామాబాద్ నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐడిఆర్ఎం రెండవ జాతీయ మహాసభల కరపత్రాలు సంఘం నాయకులు కమలాపురం రాజన్న,పి. నర్సింగరావు, ఎం.నరేష్,ఎస్. శ్రీనివాస్,కుషాల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కమలాపురం రాజన్న మాట్లాడుతూ.. సిఐడిఆర్ఎం అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం యొక్క రెండవ జాతీయ మహాసభలు తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో 2025 జనవరి 5,6,7 తేదీలలో రెండు జాతీయ రెండో మహాసభలు జరుగుచున్నవనీ,ఇట్టి మహాసభలకు మల్లెపల్లి లక్ష్మయ్య మరియు డాక్టర్: గోపీనాథ్ ల నేతృత్వంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మహాసభలలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మరియు హక్కుల కోసం చేయాల్సిన కర్తవ్యాలను మననం చేసుకొని జాతీయ మాసబల లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతుంది,కావున ఇట్టి మమహాసభలకు ప్రజలు పెద్ద ఎత్తున కదలి జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## స్వగ్రామానికి మృతి దేహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) నవంబర్ 27/: ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గంట చిన్న ముత్తన్న(56) బతుకు దెరువు కోసం కొంత కాలం క్రితం గల్ఫ్ దేశం కతార్ వెళ్లాడు. అక్కడ అరబ్బుల ఇంట్లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. యజమానితో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రెండు రోజుల పాటు తన స్నేహితుల దగ్గర ఉన్నాడు. తిరిగి తన యజమాని దగ్గరకు వెళ్తున్నానని స్నేహితులతో చెప్పి అక్కడి నుంచి బయలు దేరాడు. యజమాని దగ్గరకు వెళ్లకుండి నవంబర్ 13న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన యజమాని అప్పటికే ఐడి కార్డు బ్లాక్ చేయడంతో మృతదేహం ఇండియాకు తీసుకురావడానికి 6000 రియల్(లక్షా యాభైవేలు) ఖర్చు అవుతుందని కతర్ అధికారులు తెలపడంతో ముత్తన్న స్నేహితులు తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధును కలిసి విషయాన్ని తెలిపారు. ఆయన ఈ విషయాన్ని ఐసిబిఎఫ్ కార్యవర్గ సభ్యుల సహకారంతో ఎంబసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మృతదేహాన్ని ఐసిడబ్ల్యూఎఫ్ ఫండ్ మృతదేహాన్నిఇండియాకు ముత్తన్న పంపించారు.హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి స్వగ్రామం వరకు తెలంగాణ ప్రభుత్వం తరపున ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. గత వారం రోజుల నుంచి నిరంతరం కష్టపడ్డ తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధు, ఐ సి బి ఎఫ్ సెక్రెటరీ మహమ్మద్, శంకర్ గౌడ్, ఇండియా ఎంబాసి అధికారులకు ప్రవాసి సంక్షేమ సమితి అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

## పొన్నూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం .




పొన్నూరు నవంబర్ 27. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని ఉప్పరపాలెం , సీతారాంపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం ఎక్కడ ఇంచు రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. అంతరం ఏవో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ తీరు, 75 కేజీలు బస్తా ఏ గ్రేడ్ రకం రూ.1740, బి గ్రేడు 75 కేజీలు బస్తా రూ .1725 ధాన్యం తేమశాతం 17 కంటే తక్కువగా ఉండాలని, మిగిలిన నాణ్యత ప్రమాణాలను పాటించి



ఉన్న ఎడల, గోని సంచులు కూలీ ఖర్చులు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరించి రైతుకు మేలు చేకూర్చే విధంగా ఉన్నట్లు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సక్రమంగా సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ఎఫ్ ఎం ఎస్ పథకం ద్వారా ఇచ్చే ఉచిత మినుము, చిరు సంచుల పంపిణీ కార్యక్రమాన్ని పై రెండు గ్రామాలలో నాయకుల సమక్షంలో చేపట్టారు. రైతులు విబిఎన్ ఎనిమిది అనే మినుము రకాన్ని కొద్ది కమతంలో రాబోయే దళవ లో పల్లాకు తెగులు తట్టుకునే రకాన్ని సాగు చేసుకోవాలని సూచించారు. దాల్వాకు పంటల భీమా కింద రైతు సోదరులు తమ పంటలను కొద్ది మాత్రం ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఆఖరు తేది డిసెంబర్ 15 అని తెలియజేశారు. పంట బీమా నమోదు చేసుకునే రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది నుండి పంట సాగు పత్రం తీసుకొని సి ఎస్ సి నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచి చుండు పద్మ , ఉప్పరపాలెం, సీతారాంపురం రైతు సేవ కేంద్రం సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని మూడు జిల్లాల్లో కొత్త ఎయిర్ పోర్టులు..!!

### బసంత్ నగర్ ఎయిర్పోర్టు స్థల మార్పిడి ప్రభుత్వ నిర్ణయం....



**రామగుండం/నవంబర్ 27(జనం రిపోర్టర్):** వరంగల్ తో పాటు మరో మూడు చోట్ల ఎయిర్పోర్టులు మంజూరు చేయాలని, వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల చర్యలు చేపడ్తున్నామని, కేంద్రం కూడా సహకరించాలని, అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్లోనూ:- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి సీఎం రేవంత్రెడ్డి తీసుకెళ్లారు. ఆ భూమి వివరాలు ఏఏఐకి అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనువుగా లేదని, ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని, అక్కడ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని చెప్పారు. అదనంగా అవసరమైన భూమి సేకరించి, అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్ కు వెంటనే ఎయిర్పోర్ట్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్య కూడా ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలి



చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 27: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి ఉన్నత లక్ష్యాయాలను చేరుకోవాలని వీణదారి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో వీణాదరి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని జి సాహితి,9వ తరగతి విద్యార్థి ఎం.మనితేజ లు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పుష్పగుచ్ఛముతో అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ....విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు -జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ రోజు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలి, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. సీసీటీవీ ల పైన



ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీ ల ఏర్పాటుకు తోడ్పాడాలి.ఎప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలి. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదు. నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి , పరిగి, వికారాబాద్, తాండూర్ మరియు ఏ ఆర్ డి ఎస్ పి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టణంలో ఫాగింగ్ కార్యక్రమం



**పొన్నూరు/నవంబర్ 27(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో బుధవారం రాత్రి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిని ఎస్పిపి రోడ్డు, 23వ వార్డు వార్డుల్లో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. గృహ వినియోగదారులు తమ వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో వేయరాదని మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి దోమల నివారణకు సహకరించాలని వారు కోరారు.

## యావపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీవో..!!

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎంపీడీవో అనురాధ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ నవంబర్ 27 (జనం రిపోర్టర్): నవాబుపేట్ మండల పరిధిలోని యావపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ అనురాధ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సరైన విధంగా విద్యార్థులకు అందుతుందా లేదా అని



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనాన్ని తయారుచేసే వారికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఆకుకూరలు విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఆకు కూరగాయల వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం లభిస్తుందన్నారు. మన కుటుంబంలో పిల్లల్లాగా భావించి ఆహారాన్ని సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ అజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## 7న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థుల 2వ స్నాతకోత్సవం

### 858 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం




పొన్నూరు నవంబర్ 27. జనం రిపోర్టర్: విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున 2వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు కలిసి స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ డిసెంబర్ 7న జరిగే 2వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. 2వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 858 (ఎంబీఏ%-%668, ఎంసీఏ%-%190) మంది ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. 7న జరిగే 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఏపీని టూరిజం హబ్‌గా తీర్దిదిద్దుతాం : పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ,:** ఆంధ్రప్రదేశ్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో పలు కీలక పర్యాటక ప్రాజెక్టులను అమలు చేయబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్రం నుంచి సహాయ సహకారాల కోసం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఏపీకి 975 కి.మీ సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం ఉండటంతో పర్యాటక రంగాభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు.గండికోట లాంటి వారసత్వ ప్రాంతాల అభివృద్ధితో పాటు రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు పవన్ వివరించారు.రాబోయే రోజుల్లో ఏపీకి పర్యాటక పరంగా అనేక పెట్టుబడులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం.. ఆకట్టుకుంటోన్న తెలంగాణ బీజేపీ పోస్టు




**హైదరాబాద్, :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ బీజేపీ పెట్టిన పోస్టు ఆకట్టుకుంటోంది. ప్రధాని మోడీ రాజ్యాంగ విలువలను అనుక్షణం కాపాడుతున్నారని, రాజ్యాంగ గౌరవాన్ని కాపాడుతూ మోడీ ప్రజా యోగ్యమైన పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. సత్యమేవ జయతే నినాదమే ఊపిరిగా సదా రాజ్యాంగ పరిరక్షణలో నరేంద్ర మోడీ అంటూ రాసుకొచ్చింది. న్యాయ వ్యవస్థలో మార్పులు, ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ పరిరక్షణలో భాగమేనని తెలిపింది. రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ నారీశక్తి బిల్లు పరిష్కరణ, రాజ్యాంగబద్ధంగానే ట్రిపుల్ తలాక్ సమస్యకు పరిష్కారం, రాజ్యాంగానికి లోబడే అయోధ్య వివాదానికి చెక్ పెట్టిన వైనం అంటూ వెల్లడించింది. బాబాసాహెబ్ అంబేడ్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఉదాత్తమైన విలువలను నిలబెట్టడానికి నా జీవితంలో ప్రతి క్షణం అంకితం చేస్తానని ప్రధాని మోడీ చెప్పిన మాటలను రాష్ట్ర బీజేపీ సోషల్ మీడియా 'ఎక్స్'వేదికగా ట్వీట్ చేసింది.

## ఆ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం..

### హరీశ్ రావుకు బీఆర్ నాయుడు హామీ

**హైదరాబాద్, :** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలంగాణకు చెందిన కీలక నేతలతో వరుసగా భేటీ అవుతున్నారు. ఇటీవల సీఎం రేవంత్, మాజీ మంత్రి కేటీఆర్‌లను కలిసిన ఆయన.. తాజాగా సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో భేటీ అయ్యారు. నగరంలోని హరీష్ నివాసంలో వీరిద్దరు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాబీఆర్ నాయుడిని శాలువాతో సత్కరించి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించిన ఆయనకు తిరుమల శ్రీవారికి సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని హరీష్ రావు అన్నారు. తిరుమల ఆలయ అభివృద్ధికి బీఆర్ నాయుడు మరింత కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల స్వామి దర్శనం కోసం వస్తున్నందున..తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన్ను హరీష్ రావు కోరారు. తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి వంటి సేవలను మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయన్నారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి, టీటీడీ బోర్డులో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని టీటీడీ చైర్మన్ హరీశ్ రావుకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా, సిద్దిపేట, కరీంనగర్‌లో టీటీడీ ఆలయాల పనులను త్వరగా పూర్తిచేయాలని హరీశ్ రావు కోరారు.

## పరామర్శకు వెళితే అరెస్టులు చేస్తారా? ఇదేమీ రాజ్యం

### - రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

**హైదరాబాద్, :** తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. గురుకుల విద్యార్థిని మృతి నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటు.తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బ్యారికేడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికం,ఇది మీడియా స్వేచ్ఛను హరించడమే. వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే.ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తుంగలో తొక్కుతున్నది. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియా పై కఠిన ఆంక్షలు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి..?' అంటూ హరీశ్ రావు మండిపడ్డారు.

## రాజ్యాంగం బలంగా ఉంటేనే దేశం అంత బలపడుతంది

**న్యూఢిల్లీ,:** రాజ్యాంగం ఎంత బలంగా ఉంటే దేశం అంత బలపడుతుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్పెషల్ ట్వీట్ చేసిన ఆయన..ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయం, హక్కులు అందరికీ సమానంగా ఉండాలన్నదే మన రాజ్యాంగం ప్రాథమిక స్ఫూర్తి అని, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించాలని చెప్పారు. సమాజంలోని పేద, అత్యంత బలహీన వర్గాలను రక్షించడానికి రాజ్యాంగం ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. అది ఎంత బలంగా ఉంటే మన దేశం అంత బలపడుతుందన్నారు. ఈ రోజున రాజ్యాంగ భావనను పరిరక్షించిన యోధులు, అమరవీరులు, రాజ్యాంగ పరిషత్‌లోని ప్రతి సభ్యునికి నివాళులు అర్పించారు.దానిని పరిరక్షించాలనే నా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నానని 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు.

# భారత రాజ్యాంగం ప్రగతి శీల పత్రం



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం సజీవ, ప్రగతి శీల పత్రమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముఉభయసభలనుద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా మనం సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించామని అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలను రాష్ట్రపతి విడుదల చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్మారక నాణెం, స్టాంపు విడుదల చేశారు. పాత పార్లమెంట్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు ఉభయ సభల సభ్యులు పాల్గొన్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ప్రసంగించారు. మన రాజ్యాగం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిందని అన్నారు. ఇది మన రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే సందర్భమని అన్నారు. పార్లమెంటు సభ్యులు ప్రజాస్వామ్య సంరక్షకులని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ పేర్కొన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులు నిలిపివేసిన చీకటి కాలం ఎమర్జెన్సీ అని పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలుగుప్పించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న కోట్లాది మంది భారతీయులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభినందనలు తెలిపారు. రాజ్యాంగం మన దేశ ప్రజల సంవత్సరాల తపస్సు, త్యాగం, చాతుర్యం, శక్తి మరియు సామర్థ్యాల ఫలితమని అన్నారు.

## సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం
## అందరికీ అందాలనేది రాజ్యాంగ లక్ష్యం



అమరావతి : సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యంగ లక్ష్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని, నేడు పవిత్ర, విశిష్టమైన రోజని చంద్రబాబు అన్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగం రచించారని చెప్పారు. రాజ్యాంగ పరిషత్‌లో తెలుగు వాళ్లు ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యంగ లక్ష్యం అని అన్నారు. ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నామని, దీనిని దుర్వినియోగం చేసిన నేతలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెబుతున్నారని అన్నారు. ప్రాథమిక హక్కులను కూడా గతంలో ఎలా కాలరాశారో చూశామన్నారు. అధికార దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ఉల్లంఘనేనని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలని చంద్రబాబు తెలిపారు.

## సిఎం పదవికి షిండే రాజీనామా



ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ పదవీ కాలం నేటి (మంగళవారం)తో యుగియనుంది. దీంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ఏక్‌నాథ్ షిండే తన పదవికి ఈరోజు రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు అందజేశారు. షిండేతోపాటు మహాయతి కూటమిలో ఉన్న బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్‌సిపి పార్టీకి చెందిన అజిత్ పవార్‌లిద్దరూ గవర్నర్ కార్యాలయానికి చేరుకుని ఉపముఖ్యమంత్రులుగా వారి పదవులకు రాజీనామాలు చేశారు. రాజీనామా లేఖల్ని గవర్నర్‌కి అందజేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోయే ముందు వరకు షిండే తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగనున్నారు. కాగా, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మహాయతి కూటమిలోని బిజెపి పార్టీ 132 సీట్లను గెలుచుకుని పెద్ద పార్టీగా అవతరించింది. బహుశా బిజెపికి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్‌నే ముఖ్యమంత్రి పీఠం వరించనుందని వార్తలొస్తున్నాయి.

## రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి



తాడేపల్లి : రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు. రాజ్యాంగానికి ఆమోదించబడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం వైఎస్.జగన్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతత్వానికి హామీ ఇస్తుంది. అలాంటి ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఈవీఎంల పనితీరు గురించి దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. వీటి పనితీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మెజారిటీ దేశాలలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు మనం కూడా బ్యాలెట్ వైపు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాదు.. ఉన్నట్టుగా కూడా కనబడాలి. అందరి ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యం కొంతకాలంగా అణచివేయబడుతోంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా రాజ్యాంగాన్ని రూపొందించిన మన దార్శనిక నాయకులు సమానత్వం వైపు నడిపించారు' అని వైఎస్ జగన్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## తిరుమల శ్రీవారి హుండీలో చోరీ - నిందితుడు అరెస్ట్



తిరుమల : ఈనెల 23న మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల శ్రీవారి హుండీలో నగదు చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శ్రీవారి ఆలయంలోని స్టీల్ హుండీ నుంచి తమిళనాడుకు చెందిన వేణులింగం అనే వ్యక్తి నగదు చోరీ చేసి పారిపోయాడు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా దొంగతనం జరిగినట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు నిందితుడిని పట్టుకొని దొంగిలించిన రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని టిటిడి విజిలెన్స్ అధికారులు పోలీసులకు అప్పగించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# భారత్ లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలి

## డాక్టర్ కె.ఏ. పాల్..



సత్య సాయి జిల్లా నవంబర్ 27 జనం రిపోర్టర్. భారత్లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డాక్టర్ కె.ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ఈ రోజు కొట్టివేసింది. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు పాల్పడినట్లు రుజువైతే అభ్యర్థులపై కనీసం 5 సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయమని ఇతర అభ్యర్ధనలతో పాటు కోరడం జరిగింది. పిటిషనర్ ఇన్ పర్సన్ గా హాజరైన డాక్టర్ పాల్ తొలుత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరలేలతో కూడిన ధర్మాసనం ముందు ఇలా సమర్పించారు: "ఈ పిల్ ను నేను చాలా ప్రార్థనల తరువాత దాఖలు చేశాను." ఆయన ముగించడానికి ముందే జస్టిస్ నాథ్ మౌఖికంగా ఇలా వ్యాఖ్యానించారు: 'మీరు ఇంతకు ముందు కూడా పిల్స్ దాఖలు చేశారు. ఇంత అద్భుతమైన ఆలోచనలు మీకెలా వచ్చాయి?" దీనిపై పిటిషనర్ స్పందిస్తూ "తాను ఇప్పుడే లాస్ ఏంజిల్స్లో జరిగిన గ్లోబల్ పీస్ సమ్మిట్ నుంచి వస్తున్నానని, శనివారం జరిగిన శిఖరాగ్ర సదస్సు ఘన విజయం తరువాత ఇప్పుడే వచ్చానని చెప్పారు. ఈ పిల్లో నాకు మద్దతుగా 180 మంది రిటైర్డ్ ఐఏఎస్ / ఐపీఎస్ అధికారులు, న్యాయమూర్తులు ఉన్నారు. నేను గ్లోబల్ పీస్ ప్రెసిడెంట్ ని మరియు నేను 3,10,000 మంది అనాథలను మరియు 40 లక్షల మంది వితంతువులను సంరక్షించాను. ఢిల్లీలో 5 వేల మంది వితంతువులున్నారు". రాజకీయ రంగంలో ఎందుకు జోక్యం చేసుకోవాలనుకుంటున్నారని జస్టిస్ నాథ్ ప్రశ్నించగా, దీనిపై ఆయన స్పందిస్తూ, 'ఇది రాజకీయం కాదు. చూడండి, నేను 155 దేశాలకు మరియు ప్రపంచంలోని ప్రతి దేశానికి వెళ్లాను, మీరు %ళి%బ్యాలెట్ పేపర్ ఓటింగ్%ఠి% ను చూస్తే. ప్రపంచంలోని ప్రతి ప్రజాస్వామ్యాన్ని చూస్తే (ఫిజికల్ బ్యాలెట్ పేపర్ ఉంటుంది). ప్రతి దేశం.. 180 దేశాలు.. నియంతలు తప్ప, వారికి ఎన్నికలు లేవు కాబట్టి, పుతిన్తో కలిసి రష్యాకు, అసద్తో సిరియాకు, చార్లెస్ టేలర్తో లైబీరియాకు వెళ్లి ఆయన్ను జైలు నుంచి బయటకు తీసుకొచ్చాను. ప్రస్తుతం ఆయన జైల్లో ఉన్నారు. ఆయన సతీమణి కూడా శనివారం సదస్సుకు హాజరయ్యారు. మేము ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నాము" అన్నారు. ఇది ఆర్టికల్ 14, 19, 21ల ఉల్లంఘనేనని డాక్టర్ పాల్ వాదించారు. 'ఈ రోజు రాజ్యాంగ దినోత్సవం, యువర్ ఆనర్' అని పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ.. 'ఈ కేసును విచారించడానికి చాలా ముఖ్యమైన రోజు!' అని వ్యాఖ్యానించారు. తనను ఆర్టికల్ 32 కోర్టును ఆశ్రయించడానికి మరియు వాస్తవాలను సమర్పించడానికి అనుమతిస్తుందని డాక్టర్ పాల్ తన వాదనలను కొనసాగించారు. "వాస్తవాలు చాలా స్పష్టంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందరికీ తెలుసు కానీ ప్రత్యోపాయం ఎందుకు లేదు? 43 ఏళ్లుగా ప్రపంచ ప్రధానులకు, దేశాధినేతలకు మానవతావాద, రాజకీయ సలహాదారుగా ఉన్నాను. ప్రస్తుత ప్రధానితో సహా గత ఆరుగురు ముఖ్యమంత్రులు, ప్రధానులు కూడా నా సదస్సుకు హాజరయ్యారు. ఆగస్టు 8 న 18 రాజకీయ పార్టీలు, న్యూఢిల్లీలోని లె మెరిడియన్లో ఈ ప్రార్థనకు మద్దతు తెలిపాయి అంటే మీరు కూడా ఆశ్చర్యపోతారు. ప్రార్థన అంటే ఏమిటి? మిగతా ప్రపంచాన్ని అనుసరిద్దాం. మొత్తం 197 దేశాల్లో 180 దేశాలు అనుసరిస్తున్న విధానాన్ని మనం అనుసరించాలన్నదే.... ప్రపంచం కంటే భారత్ భిన్నంగా ఉండాలని మీరు కోరుకోవడం లేదా అని జస్టిస్ నాథ్ మౌఖికంగా ప్రశ్నించగా, 'అవినీతి ఉంది కాబట్టి' అని సమాధానమిచ్చారు. ఈ వాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ .. "ఎలాంటి అవినీతి లేదు. అవినీతి అని ఎవరు చెప్పారు?" తన వద్ద అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. తొమ్మిది వేల కోట్లు, వంద కోట్ల డాలర్లకు పైగా నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఈ ఏడాది జూన్ లో ప్రకటించిందని, దాని పర్యవసానం ఏమిటని?... ఇప్పటికే గత ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేశామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని ఆయన అన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ.. 'ఈ వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి సమస్యా లేదు. మీకే సమస్యగా వుంది." ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ చేస్తారని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలతో సహా ఆరు ప్రధాన పార్టీలకు 12 వందల కోట్లు ఒక వ్యాపారవేత్త ఇచ్చారని వారు పేరు చెప్పడానికి ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. అయితే దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ.. 'ఎన్నికల సమయంలో మాకు ఎప్పుడూ డబ్బులు అందలేదు. మాకు ఏమీ అందలేదు..." డాక్టర్ పాల్ కొనసాగిస్తూ, "ఇటీవలి ఎన్నికల్లో, నేను మాఫియాను చూశాను. నేను పోలీస్ గా ఉన్నాను. పోలీసులు, ఇతరులు నన్ను గౌరవిస్తున్నందున నన్ను వదిలేశారు. నమ్మశక్యం కాని అవినీతి కారణంగా ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లి అక్షరాలా ఈవీఎంలను పగులగొట్టారని స్వామి సహా కొందరు సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. కాబట్టి, ఇది ఊహకు అందనిది.. మా సదస్సుకు హాజరైన నిపుణుడు ఎలాన్ మస్క్ ను తీసుకోండి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఆయన లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. 2018లో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని ట్వీట్ చేశారని, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి, నేను ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారనే తన ట్వీట్లను జత చేశానని చెప్పారు." జస్టిస్ నాథ్ పిల్ను కొట్టివేస్తూ ఇలా అన్నారు. "ఇక్కడ ఏం జరుగుతోంది. ఎన్నికల్లో ఒకవేళ మీరు గెలిస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ జరగలేదని ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసారు అని, చంద్రబాబు నాయుడు ఓడిపోయినప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని చెప్పారు. ఇప్పుడు ఈసారి జగన్ మోహన్ రెడ్డి ఓడిపోయారని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఆయన అంటున్నారని అన్నారు.

# గుత్తాధిపత్యం గతచరిత్రే




ఏ మాత్రం అవకాశం దొరికినా ప్రాంతీయ పార్టీల మీద జాతీయ పార్టీలు దుమ్మెత్తి పోస్తుంటాయి. తమది సువిశాలమైన జాతీయవాదమనీ, వాటిది సంకుచిత ప్రాంతీయ వాదమనేది ప్రధానంగా ముందుకుతెచ్చే వాదన. కానీ, ఆసేతు హిమాచలం పరచుకొని ఉన్నది వైవిధ్యభరితమైన భారతం. దేశాన్ని ఒకే గాటన కట్టి పబ్బం గడుపుకోవాలన్నదే జాతీయ పార్టీల భావన. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ అన్న తేడాలు ఉండవు. దొందూ దొందే. విభిన్నమైన జాతులు, భాషలు, ఆచారాలు ఉండటమనేది సమస్య కాదు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలనే కోరుకుంటారు. కానీ, ఒక్కో ప్రాంతం ప్రజల ఆశలు, ఆకాంక్షలు భిన్నంగా ఉంటాయి. అందులో నుంచే ప్రాంతీయ వాదం, దానికి కొనసాగింపుగా పార్టీలు ఆవిర్భవిస్తాయి. అధికారం కోసం జరిగే పోరులో ఓట్ల రూపంలో, సీట్ల రూపంలో ఆ ఆకాంక్షలే వ్యక్తమవుతాయి. తాజాగా వెలువడిన మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రాంతీయ శక్తుల ప్రాముఖ్యాన్ని, అనివార్యతను చాటిచెప్పాయి. మహారాష్ట్రలో శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంతో పొత్తు పెట్టుకొని బీజేపీ తన ఉనికిని నిలబెట్టుకున్నది. రెండు ప్రాంతీయ పార్టీలను చీల్చి, ఆ చీలిక వర్గాలతో కలిసి పోటీచేసింది. అత్యధికంగా 149 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ సొంతంగా మెజారిటీకి కొద్దిదూరంలో ఆగిపోయింది. అంటే మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడక తప్పని పరిస్థితి. 'ఏక్ హై తో సేఫ్ హై' వంటి హద్దు మీరిన ప్రచారం జరిపినప్పటికీ వేర్వేరు ప్రాంతాల్లో మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల ఓటు బదిలీ నుంచి లాభపడింది. కాంగ్రెస్ సీట్లు భారీగా నష్టపోతే బీజేపీ అతిపెద్ద పార్టీగా ముందుకువచ్చి పట్టు బిగించింది. ఇటు కాంగ్రెస్ చీలిక పార్టీల అవశేష వర్గాలతో కలిసి పోటీచేసినా కనీసం ప్రధాన ప్రతిపక్ష హెూదాకు అవసరమైనన్ని సీట్లు కూడా దక్కించుకోలేకపోయింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను పోల్చి చూసుకుంటే అంతరం అంతంత మాత్రమేనని తెలిసిపోతుంది. జార?ండ్ ఫలితాలు ప్రాంతీయ పార్టీల ఉనికిని బలంగా చాటాయనే చెప్పాలి. రాష్ట్ర సాధనకు ఉద్యమించిన జేఎంఎం కేంద్రం వేధింపులను, బీజేపీ విష ప్రచారాన్ని తట్టుకొని నిలిచి ప్రజాక్షేత్రంలో జెండా ఎగురవేసింది. కాంగ్రెస్ అంటకాగే పార్టీ స్థాయికి దిగజారిపోయింది. కేంద్ర, రాష్ట్ర అధికార పీఠాలను జాతీయ పార్టీలు అధిరోహించాలంటే ప్రాంతీయ పార్టీల మద్దతు, అండదండలు లేకుండా సాధ్యమయ్యే రోజులు ఎప్పుడో పోయాయని ఈ ధోరణి సూచిస్తున్నది. రెండు పెద్ద పార్టీలు ఎంతగా వద్దనుకుంటున్నా ప్రాంతీయపార్టీలు మళ్లీ మళ్లీ తలెత్తుకుంటూనే ఉన్నాయి. తమ సత్తాను, అనివార్యతను చాటుకుంటున్నాయి. సమాఖ్యవాదం ప్రాముఖ్యాన్ని పదే పదే గుర్తుచేస్తూనే ఉన్నాయి. జాతీయ పార్టీలు ప్రాంతీయ ఆకాంక్షల పరిపూర్తిలో ఘోరంగా విఫలం కావడమే అందుకు ప్రధాన కారణం. ఎప్పటికైనా ప్రాంతీయ పార్టీలే దేశానికి శ్రీరామరక్ష అని చెప్పకతప్పదు.

# వెర్రితలలు వేస్తున్న స్వేచ్ఛ




ఒక దినపత్రికలో ఇటీవల కేసీఆర్ గురించి ప్రచురితమైన తాటికాయంత శీర్షిక ఆయనపై దుష్ప్రచారానికి పరాకాష్ఠ. తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల ఆరాధ్య నాయకుడిపై ఆ వార్తా పత్రిక విషం కక్కిందనడానికి ఆ శీర్షికే నిదర్శనం. ప్రజాస్వామ్యంలో మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణిస్తుంటాం. అలాంటిది ఒక పత్రికకు ప్రజా జీవితంలో ఏ వార్త ప్రధానమో, ఏది కాదో అర్థం కాని పరిస్థితి నెలకొనడం శోచనీయం.దఆ పత్రికకు ఎంత కసి, కక్ష ఉంటే తప్ప ఇంతటి దుస్సాహస శీర్షికతో కూడిన ఒక వార్త ప్రచురిస్తుంది? ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, విలువలు పాటించవలసిన జర్నలిజం.. నిజనిర్ధారణ సిద్ధాంతాన్ని గాలికి వదిలేసి, విద్వేషపూరిత విష ప్రయోగం మనుషుల మస్తిష్కాల్లోకి జొప్పించజూడటం హేయనీయం. కేసీఆర్ వ్యక్తిత్వ హననానికి నిర్లజ్జగా, నిర్హేతుకంగా సదరు పత్రిక పూనుకోవడం అత్యంత దారుణం. మానసిక హీన దుర్బల ఉద్వేగంలో ఉచ్చరించిన పదజాలాన్ని సార్వజనీన ఆమోదమైందని, సత్యదూర భావనలను ప్రచురించడం ఏ పాటి జర్నలిజం నైతిక వర్తనమో అర్థం కావడం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, సమస్యల విషవలయంలో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడానికి సువిశాల మానవీయ దృక్పథంతో విలువలకు కట్టుబడి భావనలను వ్యక్తపరచవలసిన పత్రిక చేయవలసిన పని ఇదేనా? పొద్దస్తమానం మానవ ఉద్వేగాలతో ఆటలాడుతూ జర్నలిజాన్ని పచ్చి వ్యాపారాత్మకంగా, స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బలి చేస్తూ సంయమనం, సుహృద్భావం, ప్రజా సంక్షేమం.. ప్రమాణాలుగా విరజిల్లవలసిన మాధ్యమం పచ్చి ప్రకోపాల వ్యక్తీకరణకు వాహకమై ప్రజలను రెచ్చగొట్టి సమాజ కల్లోలానికి ప్రేరేపించడం విచారించదగిన దుష్పరిణామం. ఉద్రేకాలను పురిగొల్పుతూ తాము సంధించే విషపూరిత, విద్వేషపూరిత శీర్షికల వల్ల సాధించేదేముంది? ఏ రాజకీయ పక్షాన్నో, ఏ పార్టీ నాయకుడినో సమర్థించి తను పబ్బం గడుపుకోవడానికి జర్నలిజం వ్యవస్థనే సాధనంగా మలుచుకోవడం ఒక దుష్ట సాంప్రదాయం. భారత రాజ్యాంగం ప్రసాదించిన 'స్వేచ్ఛ' వెర్రితలలు వేస్తున్న జర్నలిజం నియంత్రణ కోల్పోయి ఇలాంటి శీర్షికలు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నది. తమ స్వార్థపూరిత పరిధిలో సమాజాన్ని నియంత్రించాలనుకోవడం పరమ దుర్మార్గం. ఏది రాస్తే ప్రజలకు చేరుతుందనేది ప్రధానం కాదు. ఏది రాసినా చెల్లుబాటు అవుతుందని.. స్వేచ్ఛ పేరుతో ఇంతగా దిగజారిన పరిస్థితిని కల్పించే ఏ మాధ్యమమైనా ఖండనీయమే. రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా అహరహం తపించి, రాష్ట్రాన్ని సాధించి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహెూన్నత వ్యక్తి కేసీఆర్. దేశంలో ఎవరికీ ఊహకందని నిర్మాణాత్మక ప్రగతి పథకాలను ప్రవేశపెట్టి, సర్వవిధాలుగా తెలంగాణను తీర్చిదిద్దిన మహా మనీషి కేసీఆర్. అలాంటి వ్యక్తిని కించపరుస్తూ అదే సెన్సేషనల్ వార్తగా ప్రచురిస్తూ పైశాచికానందాన్ని పొందడం జర్నలిజానికి ఒక మాయని మచ్చ.

# ప్రాంతీయ పార్టీలు చిరంజీవులు



దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని, జాతీయ పార్టీలైన తమది మాత్రమే ఎదురులేని ఆధిపత్యం కావాలని కాంగ్రెస్, బీజేపీ కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నాయి. అది నెరవేరేది కాదని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. ఈ రెండు జాతీయ పార్టీలు తమ సొంత బలంతో అధికారానికి రాలేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోక తప్పని దశ వచ్చిన తర్వాత సైతం, ఒకవైపు వాటిపై ఆధారపడుతూనే మరొకవైపు వాటిని బలహీనపరిచి, చీల్చి, కబళించే వ్యూహాలను సాగిస్తూ వస్తున్నారు. ఆయా పరిస్థితుల్లో ఈ వ్యూహాలు అప్పుడప్పుడు పనిచేసి ప్రాంతీయ పార్టీలు బలహీనపడిన సందర్భాలు లేకపోలేదు. కానీ, అవి చిరంజీవుల వలె తిరిగి అంతలోనే పైకి లేస్తూ జాతీయ పార్టీలకు తమతో కలిసి నడవక తప్పని విధిలేని స్థితిని సృష్టిస్తున్నాయి. కొద్దిరోజుల కిందటి మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఫలితాలు అందుకు తాజా ఉదాహరణ. ఎదురుగా ఉన్న సీట్ల లెక్కలే ఆ మాట చెప్తున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ రెండు ప్రాంతీయ పార్టీలతో, కాంగ్రెస్ మూడు పార్టీలతో పొత్తులు కలిసాయి. ఝార?ండ్‌లోనూ ఇరువురూ అదే పనిచేశారు. ఆ రెండింటిలో గెలిచిందెవరు ఓడిందెవరు, ఎవరికెన్ని సీట్లు వచ్చాయి అన్నవి కాదు ప్రశ్నలు. ఇరువురు కూడా ఒంటరిగా పోటీ చేయలేకపోయారు, ప్రాంతీయ పార్టీలతో పొత్తు తప్పదనుకున్నారనేది విషయం. అట్లా భావించి బీజేపీ ఎన్డీయేని, కాంగ్రెస్ పార్టీ యూపీఏని ఏర్పాటుచేసుకోవటం మొదలై రెండు నుంచి మూడు దశాబ్దాలు గడిచాయి. వాటి బలహీనతలు అంతకు మరో దశాబ్దం ముందు నుంచి ఆరంభమయ్యాయి. ఆ బలహీనతలకు మూలాలను వెతకాలంటే ఇంకొక రెండు దశాబ్దాలు వెనుకకు వెళ్లాలి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు సంబంధించి. స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి అది మన దేశాన్ని పాలిస్తున్న పార్టీ గనుక. ఆ విధంగా ఇది కనీసం అరవై ఏండ్ల చరిత్ర. బలహీనతల మూలాలు అప్పటివి కాగా, ప్రాంతీయ పార్టీలతో పొత్తులు తప్పవనుకునే విధిలేని స్థితి బీజేపీకి పూర్వరూపమైన జనసంఘ్‌కు నేషనల్ ఫ్రంట్ వేదికగా 1989లో ఏర్పడగా, కాంగ్రెస్‌కు యూపీఏ వేదికగా 2004లో ఎదురైంది. ఈ విధిలేని స్థితి ఉభయులకు కూడా ఈ 2024లోనూ కొనసాగుతున్నదనేది గుర్తించవలసిన విషయం. అంతే ముఖ్యమైన మరొక విషయం ఏమంటే, ఈ స్థితి నుంచి బీజేపీ, కాంగ్రెస్‌లలో ఏదీ కూడా కనుచూపు మేరలో బయటపడే అవకాశాలు లేవు. ఇది ఏదో జోస్యం వంటిదో లేక ఆశాభావం లాం టి మాటో కాదు. జాతీయస్థాయి పరిస్థితులను, వివిధ రాష్ట్రాల పరిస్థితులను గమనించినప్పుడు తోచేది ఇదే. పరిస్థితులు అంటే ఏమిటి? ఇందులో ప్రధానంగా గమనించవలసినవి రెండున్నా యి. మొదటిది కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా తమ అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా, తాము అధికారంలో ఉండిన సమయాలలో ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోవటం. అదే స్థితి ఇప్పటికీ ఉండటం. వైఫల్యాల నుంచి, గత పరాజయాల నుంచి పాఠాలు నేర్వకపోవటం. ఇది మొదటిది కాగా, ప్రజలలో పలురకాల చైతన్యాలు, వాటితో పాటు ఆకాంక్షలు పెరుగుతుండటం. ఏ పార్టీ పట్ల, నాయకుని పట్ల కూడా ఒకప్పటి వలె గుడ్డిగా అనుసరించే విధేయతలు లేకుండా పోతుండటం. ఈ పరిణామాల ఫలితంగా వ్యక్తిగత ప్రయోజనాల నుంచి తమ ప్రాంతీయ ప్రయోజనాల వరకు ప్రధానం అవుతుండటం. ఇది రెండవది. ఇవి రెండూ మౌలికమైన స్థితులు. తక్కినవ న్నీ వీటికి లోబడి వీటి చుట్టూ తిరిగేవే. కాంగ్రె స్, బీజేపీలలో ఎవరు ఏ నినాదాలు ఇచ్చినా, ఏ మ్యానిఫెస్టోలు ప్రకటించినా, ఎవరితో పొత్తులు పెట్టుకున్నా, మరేమి ఎత్తుగడలు వేసి నా, ఏ సిద్ధాంతాలు మాట్లాడినా, ఎటువంటి అజెండాలు తెరపైకి తెచ్చినా, అన్నీ కూడా ఈ రెండు వైఫల్యాలను, బలహీనతలను అధిగమించి, ప్రజలను నమ్మించి, అంతిమంగా అధికారం సంపాదించటానికి మాత్రమే. తిరిగి గుర్తుచేసుకోవాలంటే, తమ అస్తవ్యస్త విధానా లు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా కోల్పోయిన ప్రజల విశ్వాసాన్ని పలు విధాలుగా వారిని మరొకమారు వంచించటం ద్వారా సంపాదించి, అధికారం చేజిక్కించుకోవటం కోసమే. అదేవిధంగా, ప్రజలలో పెరుగుతున్న చైతన్యాలను, వారి సరికొత్త ఆకాంక్షలను మభ్యపెట్టి, ఏ పార్టీ పట్ల కూడా స్థిరంగా లేకుండాపోయిన విధేయతలను అధిగమించి ఎన్నికలు గెలవటం కోసమే. అందులో సఫలమవుతారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకసారి కావచ్చు, మరోసారి కాకపోవ చ్చు. వారు ఆ వలయంలోంచి బయటపడలేరన్నది మాత్రం గుర్తించవలసిన ప్రధాన విష యం. బయట పడాలంటే పైన పేర్కొన్న రెండు పరిస్థితులను అధిగమించాలి. ఆ పనిచేయటం వారికి సాధ్యమయ్యేది కాదు. తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరేందుకు అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలన, అవినీతి, ప్రజల మేలు కోసం చిత్తశుద్ధితో పనిచేయకపోవటం, వారి చైతన్యాలను, ఆకాంక్షలను పట్టించుకోకపోటం, పక్కదారి పట్టించటం, ప్రాంతాల ఫెడరల్ అవసరాలను, హక్కులను హరించి అధికార కేంద్రీకరణలు చేయటం వంటివన్నీ వారికి ఒక తప్పనిసరి అవసరం. తమ స్వార్థ ప్రయోజనాల ప్రాతిపదికగా వారికి ఏర్పడిన స్వభావమది. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. మరొకవైపు జాతీయపార్టీలకు జాతీయ ప్రయోజనాల పేరిట జాతీయస్థాయి ఆర్థికశక్తుల ప్రయోజనాలు, అనగా పెద్ద ధనవంతులు వ్యాపారాల వారు, వారితో సంబంధాలుండే విదేశీ ఆర్థికశక్తులు ప్రధానమవుతాయి. తమ యూనిటరిస్టు పెత్తందారీతనం ప్రధానమవుతుంది. అందుకు తగిన విధానాలతో పరిపాలిస్తూ అందుకోసం ప్రాంతాల ప్రయోజనాలను, ఆకాంక్షలను బలిపెట్టజూస్తారు. రెండింటి మధ్య వ్యతిరేకతలన్న వి, లేదా వైరుధ్యాలన్నవి అక్కడ మొదలవుతాయి. జాతీయ పార్టీలు, నాయకత్వాలన్నవి నిజం. జాతీయ దృష్టితో మొత్తం అన్ని ప్రాంతా ల ప్రయోజనాలను, వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామికంగా పాలించినట్టయి తే, అది మన రాజ్యాంగం చెప్పిన సహకార ఫెడరలిజం అవుతుంది. ఇండియా వంటి వైవిధ్య దేశంలో ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలకు మధ్య సహకార సమన్వయాలు ఎంత అవసరమో స్పష్టంగా గుర్తించినందువల్లనే రాజ్యాంగ రచయితలు బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రాలు, సహకార ఫెడరలిజం అనే సూత్రీకరణలను ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో చేర్చారు. కానీ, పైన చెప్పుకున్నట్టు కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఈ సూత్రీకరణలను తమ ప్రయోజనాల కోసం ఉల్లంఘిస్తూ రావటం వల్లనే తడబడుతున్నాయి. తరచూ ఓడుతున్నాయి. అధికారాన్ని సంపాదించేందుకు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితులను తమకు తామే సృష్టించుకున్నాయి. కొన్ని దశాబ్దాల కిందటే మొదలైన ఈ స్థితి నుంచి నేటికీ పాఠాలు నేర్చుకోవటం లేదు. అందుకే, ప్రాంతీయ శక్తులు, పార్టీలు ఫెడరలిజం సూత్రాల ప్రాతిపదికగా ఈ సువిశాల వైవిధ్య దేశంలో చిరంజీవులవుతున్నాయి. వాటిని తుద ముట్టించేందుకు కాంగ్రెస్, బీజేపీలలో ఏది ఎన్ని ఎత్తుగడలు వేసినా అది ఎంతమాత్రం సాధ్యం కావటం లేదు. సంఘ్‌పరివార్, బీజేపీ నాయకత్వాలు హిందూత్వ పేరిట ఆ పనిచేయవచ్చునని సాగించిన ఆలోచన సైతం పెండ్యులం కదలికల వలె మిగిలిపోవటం తప్ప, దశాబ్దాలు గడిచినా ప్రాంతీయతలను, ఫెడరలిజాన్ని గోవాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్'లో రాసినట్టు అంతం చేయలేకపోయాయి. ఆ విషయంలో కాంగ్రెస్ వలెనే ఈ శక్తులు కూడా పైన పేర్కొన్న తమ స్వార్థాలు, బలహీనతల వల్ల విఫలమవుతూ వస్తున్నాయి. మున్ముందు సఫలం కాగల సూచనలూ లేవు. వాటి స్వభావంలోనే అది ఉన్నది. కనుక ప్రాంతీయతలు, ప్రాంతీయశక్తులు, పార్టీలు చిరంజీవులు.

## ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి



తాడేపల్లి: రాజ్యాంగానికి ఆమోదముద్ర పడ్డ చరిత్రాత్మక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుంది. అలాంటి ప్రాముఖ్యత కల్గిన రాజ్యాంగ దినోత్సవాన్ని అందరూ గుర్తించాలి.ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఈవీఎంల పనితీరు గురించి దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. వీటి పనితీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మెజారిటీ దేశాలలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు మనం కూడా బ్యాలెట్ వైపు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాదు.. ఉన్నట్టుగా కూడా కనబడాలి. అందరి ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యం కొంతకాలంగా అణచివేయబడుతోంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా రాజ్యాంగాన్ని రూపొందించిన మన దార్శనిక నాయకులు సమానత్వం వైపు నడిపించారు' అని వైఎస్ జగన్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్: రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయడం వల్లే సీఎం రేవంత్ అదానీ ఇచ్చిన వంద కోట్లు తిరస్కరించాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. మంగళవారం(నవంబర్ 26) కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.'కొసరు మాత్రమే తిరిగిస్తే సరిపోదు. 12,400కోట్లు ఒప్పందాల సంగతేంటి?రాహుల్,రేవంత్‌రెడ్డిలలో ఎవరు పిచ్చోళ్ళో వాళ్లే తేల్చుకోవాలి.ఇకపై అనుముల రేవంత్ రెడ్డి కాదు..అబద్దాల రేవంత్ రెడ్డి. మైక్రోసాఫ్ట్ డేటా ప్రాజెక్టును అదానీ డేటా సెంటర్ అని రేవంత్ అనడం హాస్యాస్పదం.తనకంటే చిన్నవాడిని కాబట్టి తిట్టినా పడతాను. కానీ కేసీఆర్‌ను అనడానికి రేవంత్‌కు ఎంత ధైర్యం?ఈడీ కేసు కోసం రేవంత్,అతని మంత్రుల లెక్క మేం అదానీ కాళ్ళు పట్టుకోలేదు. బ్యాగులు మోసిన గజ దొంగ రేవంత్‌రెడ్డి.చిట్టినాయుడికి చిప్ దొబ్బిందని నిన్నటి రేవంత్ కామెంట్స్ చూస్తే అర్థమవుతోంది.నేను సైకో అయితే..సీఎం రేవంత్ సన్నాసినా? శాడిస్టా? ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఢిల్లీ నుంచి 8 రూపాయలు కూడా తీసుకురాలేదు.28సార్లు ఢిల్లీ వెళ్ళి..రేవంత్ 28 రూపాయలు కూడా తీసుకురాలేదు.

## అట్టుడుకుతున్న పాక్.. ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది మృతి



పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ)అధినేత ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారుల ఆందోళనతో పాకిస్థాన్ అట్టుడుకుతోంది. ఇమ్రాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ మద్దతుదారులు ఆదివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ, ఖైబర్ పఖ్తుంఖా ముఖ్యమంత్రి అలీ అమీన్ నేతృత్వం వహించిన ఈ కవాతు సోమవారం సాయంత్రం నాటికి ఇస్లామాబాద్ చేరుకుంది. సోమవారం రాత్రి లక్షలాది తరలి వచ్చిన ఆందోళనకారులను కట్టడి చేసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున రంగంలోకి దిగారు. నిరసన కారులు రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. రహదారులను మూసివేశారు. ఇస్లామాబాద్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటుచేశారు. తొలగించుకుంటూ నిరసనకారులు ముందుకు రాగా టియర్ గ్యాస్ ప్రయోగించి కట్టడి చేశారు. దీంతో ఆందోళన కారులు పోలీసులపై దాడికి పాల్పడటంతో అయిదుగురు భద్రతా సిబ్బంది మరణించినట్లు, అనేకమంది గాయపడినట్లు పోలీసులు పేర్కొన్నారు. పంజాబ్ ప్రావిన్స్‌లో నిరసనకారులు చేసిన దాడిలో ఒక పోలీసు అధికారి మరణించగా, 119మంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు. 22 పోలీసు వాహనాలకు నిప్పంటించారని తెలిపారు. ఆందోళనకారుల్లోనూ నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఈ నిరసనలు మంగళవారం కూడా కొనసాగుతుండటంతో పాక్ వ్యాప్తంగా హైటెన్షన్ నెలకొంది.

# సమ భాగస్వామ్యంతోనే హింస లేని సమాజం



మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తృత క్యాంపెయిన్ చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. 4 దశాబ్దాలు గడిచినా మహిళలపై హింస బహు రూపాల్లో పెరుగుతూనే ఉంది. ఇంటా బయటా మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస వ్యక్తిగత వ్యవహారం కాదు. సమాజం, కుటుంబం, న్యాయ వ్యవస్థ, ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ మహిళలకు న్యాయం, భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలి. కానీ ఆ విధమైన చర్యలు లేవు. స్త్రీల శరీరాన్ని ఒక ప్రాపర్టీగా చూస్తున్నారు. స్త్రీలు 'నో' అంటే వారి అభిప్రాయానికి విలువ, గౌరవం ఇవ్వకపోగా సామూహిక లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, స్వామీజీలు, బాబాలు, న్యాయవాదులు, మహి ళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. వారిపై కేసులు నమోదు కావు. ప్రజాగ్రహంతో నమోదయినా రాజకీయ నాయకుల పలుకుబడితో శిక్షల నుండి తప్పించుకుంటారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు వారి వస్త్రాలు, హావభావాలు, ప్రవర్తన రెచ్చగొట్టే విధంగా ఉండటం వలనే నేరాలు జరుగుతున్నాయని రాజకీయ నాయకులే నిస్సిగ్గుగా వ్యాఖ్యానిస్తున్నారు. నాలుగేళ్ళ చిన్నారుల మీదా అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. విధి నిర్వహణలో వున్న కలకత్తా జూనియర్ డాక్టర్ మీదా పాశవిక హత్యాకాండకు పాల్పడ్డారు. దీనికి ఈ పెద్ద మనుషులు ఏం సమాధానం ఇస్తారు? మానవత్వాన్ని మరిచిపోయి మహిళలను సరుకుగా చూపే విష సంస్కృతి కొత్త రూపాల్లో రాజ్యమేలుతున్నది. వ్యాపార ప్రకటనలు, సినిమాలలోనూ వ్యాపార కోణంతో స్త్రీని అసభ్యంగా చిత్రీకరిస్తున్నారు. ఏ వస్తువులు అమ్ముకోవాలన్నా స్త్రీల ఆత్మగౌరవాన్ని, అంగాంగాలను ఎర చూపాల్సిందే! 1986లో అశ్లీల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చినా ఆ తర్వాత సోషల్ మీడియా, టీవీలు, ఇంటర్‌నెట్, యూట్యూబ్ వంటి వాటికి వర్తింపచేస్తూ 2000లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం చేశారు. ఇందులో సెక్షన్ 67 కింద అసభ్య, శృంగార చిత్రాలను (పోర్నోగ్రఫీ) తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. ఒక మహిళ మీద జరిగిన దాడి ఆమె జీవించే హక్కు పైన, గౌరవంపైన దాడి వంటిది. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వాలు ఘటన జరిగినప్పుడు కంటితుడుపు చర్యలు తప్ప నేరాలను అరికట్టేందుకు నివారణా చర్యలు లేవు. మాదక ద్రవ్యాలు, మత్తు మందులు, అశ్లీల సినిమాలు, సాహిత్యం, సోషల్ మీడియా, సెల్‌ఫోన్‌లో నీలి చిత్రాల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు బలవుతున్నారు.

### గడప లోపలా హింసే

మహిళలపై జరుగుతున్న హత్యల్లో 28 శాతం కుటుంబ సభ్యులే చేస్తున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెప్తున్నాయి. మహిళలు భర్త, సన్నిహిత కుటుంబ సభ్యుల చేతుల్లోనే హతమవుతున్న ఘటనలు ఎన్నో. 2022లో ఆత్మహత్య చేసుకున్న 45,028 మందిలో సగానికి పైగా గృహిణులే వున్నారు. 2022లో భారత్‌లో ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం బాలికలు, మహిళలపై 4,28,000 కేసులు నమోదయ్యాయి. అందులో 7.9 శాతం అత్యాచార కేసులు, 21.8 శాతం భౌతిక దాడులు, 31.8 శాతం గృహ హింస కేసులు నమోదైనట్లు నివేదిక తెలుపుతున్నది. నమోదు కాని కేసులు లెక్కకు మించి ఉన్నాయి. 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఐదవదిగా పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య ప్రాకృతిక విభజనను సామాజిక కోణం నుంచి అర్థం చేసుకోవటానికి బదులుగా సామాజిక అసమానతలకు ప్రకృతిని అన్వయించి ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అనే ధోరణి సహించరాని విషయం.

### సమాజంలో స్త్రీ పురుష అంతరాలు

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయింపు విషయంలో మన రాజకీయ నాయకులు 1996 నుండి తగవులాడుకుంటూనే ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్థలన్నింటిలోనూ స్త్రీలు చురుకుగా పాల్గొనడం సాధికారిత సాధనకు అత్యంత అవసరం. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నిరాఘాటంగా పాల్గొనేంత వరకు వారి హక్కులు నిరాకరింపబడుతూనే ఉంటాయి. బాలికలకు ఉన్నత చదువులు, ఉద్యోగ, నైపుణ్యాలతో పాటుగా పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలి. స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య 17.2 పాయింట్ల తేడా ఉంది. రాజకీయ సాధికారిత సూచికలో భారతదేశం స్థానిక సంస్థల్లో కొంత మెరుగ్గా ఉన్నా విధాన నిర్ణయాలు చేసే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. 543 స్థానాలలో సుమారు 800 మంది మహిళలు పోటీ చేయగా 74 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 2019 కన్నా 4 సీట్లు తగ్గాయి. మొత్తం 13.6 శాతమే. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో పార్లమెంట్‌లో ఆమోదం పొందినా కుంటి సాకులు చెప్తూ అమలు చేయలేదు. బిల్లు అమలైతే 181 మంది మహిళలు లబ్ధి పొందేవారు. న్యూఢిల్లీ వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు-2024 ప్రకారం భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో ఉంది. ఈ తిరోగమనం విద్య, రాజకీయ సాధికారితలో క్షీణత ఫలితమే! నాగరిక సమాజానికైనా పునాది మానవ హక్కులే. మహిళల హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు. ఐక్యరాజ్య సమితి 1948 అక్టోబర్ 10 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన రూపొందించింది. ఆ ప్రకటనలో ప్రజలందరూ వారి జాతి, మతం, లింగ బేధం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బతకటానికి కావల్సిన హక్కులన్నింటినీ పొందే హక్కును ప్రకటించింది. అయినప్పటికీ జనాభాలో సగభాగంగా వున్న మహిళలు అన్ని విధాలా వెనుకబడే ఉన్నారు. స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు 1979 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొంది. స్త్రీ పురుషుల మధ్య అసమానత దేశాభివృద్ధికి ఆటంకం. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలంది. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాల లోనూ, నిర్ణాయాత్మక సంస్థలలోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది. ఆ దిశగా ప్రభుత్వాలు కచ్చితమైన నిర్ణయాలు చేసి అమలు జరపాలి.

# హెచ్చరిక.. మార్గదర్శనం..




మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కూటములు గెలుపొందాయి. మహారాష్ట్రలో బిజెపి, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన, అజిత్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి మహాయుతి ఫ్రంట్ సాధించిన అనూహ్య విజయం ఆశ్చర్యపరుస్తుంది. 288 స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజార్టీ 145 స్థానాలు కాగా మహాయుతికి 234 స్థానాలొచ్చాయి. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన, శరద్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి ఫ్రంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కి 48 సీట్లే దక్కాయి. అంచనాలకు మించి ఓట్లు, సీట్లు రావడానికి బిజెపి సహజసిద్ధంగా ప్రయోగించిన హిందుత్వ కార్డు, అస్తిత్వ రాజకీయాలు ప్రధాన కారణం. కుల, మత, ప్రాంతీయ భావాలను తనకు అనుకూలంగా మరల్చుకోవడంలో, ఓట్లను సమీకరించడంలో సక్సెస్ అయిందని ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. మరాఠా కోటాను తానే తెరమీదకు తెచ్చి, నిరసనగా ఆందోళనలు చేస్తున్న తరగతులను సైతం తన వైపు తిప్పుకుంది. ఉచిత పథకాలొద్దని విపక్షాలకు సుద్దులు వల్లించే బిజెపి, అధికారం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది. గిరిజన రాష్ట్రం జార?ండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఘన విజయం బిజెపికి మింగుడు పడని వ్యవహారం. రాష్ట్రంలో 81 స్థానాలకుగాను జెఎంఎం ఫ్రంట్ 56 సీట్లు గెలుపొందింది. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకి కేవలం 24 సీట్లొచ్చాయి. అవినీతి ఆరోపణల కేసులో జెఎంఎం చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ జైలులో పెట్టించింది. సార్వత్రిక ఎన్నికలకు బయటికి రానీయలేదు. బెయిల్ రాకుండా అడ్డుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో మాత్రమే హేమంత్‌కు బెయిల్ లభించింది. హేమంత్ జైలులో ఉండగా కొన్నాళ్లు సిఎంగా పని చేసిన ఆయన సోదరుడు చెంపయి సోరెన్‌ను బిజెపి తమలో చేర్చుకున్నా, ప్రధాని మోడీ, ఇతర బిజెపి పెద్దలు హేమంత్ అవినీతి పరుడంటూ పెడబొబ్బలు పెట్టినా, మత విద్వేషాలు, ఎస్‌టి, నాన్-ఎస్‌టి విద్వేషాలు రెచ్చగొట్టినా ఆ కుట్రలను పటాపంచలు చేసి జెఎంఎం ఫ్రంట్‌కు ప్రజలు ఘన విజయం అందించారు. హేమంత్‌పై బిజెపి చర్యలన్నీ రాజకీయ కక్షతో కూడుకున్నవని గ్రహించి జెఎంఎం ఫ్రంట్‌కు రెండోసారి పట్టం కట్టి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. హేమంత్ సారథ్యంలోని ప్రభుత్వమే తమ హక్కులను పరిరక్షిస్తుందని ఆదివాసీలు, ఇతరులు సైతం నమ్మారు. జెఎంఎం కూటమి విజయానికి అది ప్రకటించిన, ఇంతకు ముందు అమలు చేసిన సంక్షేమ పథకాలూ కారణమే. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలతో పాటు మార్గదర్శనమూ కావిస్తున్నాయి. ప్రపంచ ద్రవ్య పెట్టుబడికి, నయా-ఉదారవాద విధానాలకు దేశానికి మహారాష్ట్ర ముఖద్వారం. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్ ఈ రాష్ట్రంలోనిదే. అందుకే మహారాష్ట్ర చేజారి పోకుండా ఎన్నికల ప్రకటనలో జాప్యం సహా అన్ని పాచికలనూ బిజెపి వాడింది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన విపక్ష ఎంవిఎ చివరి వరకు ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉంది. సీట్ల సర్దుబాట్లలో అసంతృప్తులు, పార్టీల ఆధిపత్య ధోరణి ఎంవిఎను ఘోరంగా దెబ్బతీసింది. జార?ండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్థవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార?ండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. అటవీ రాష్ట్రమైన జార?ండ్‌లో సహజ వనరులను అదానీ, ఇతర కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న బిజెపి పన్నాగం పారలేదు. వయనాడ్‌లో ప్రియాంక గెలుపు ఊహించినదే. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సిపిఎం జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి. మతతత్వ-కార్పొరేట్ విధానాలను మరింత ముందుకు తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ప్రజలు అప్రమత్తతతో మెలగాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com